



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 210

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శుక్రవారం 29 డిసెంబరు 2023


## విశ్వసనీయతకు ఈ ప్రభుత్వం మారు పేరు: కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం జగన్




**తాడేపల్లి,కలంకౌంటర్** : జనవరి 1 నుంచి వైయస్ఆర్ పెన్షన్ కానుక రూ.3వేలకు పెంపు, జనవరి19న అంబేద్కర్ విగ్రహావిష్కరణ, ఫిబ్రవరి 5 నుంచి 14 వరకూ వైయస్ఆర్ చేయూత జిల్లా కలెక్టర్లతో సీఎం జగన్ గురువారం తాడేపల్లిలోని తన కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. పెన్షన్లు, ఆసరా, చేయూత పథకాలపై అధికారులతో సీఎం సమావేశం చేపట్టారు . అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవం తదితర కార్యక్రమాలపై కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. జనవరిలో 3, ఫిబ్రవరిలో 1, మొత్తంగా నాలుగు ప్రధానమైన కార్యక్రమాలు చేస్తున్నామని, ఎక్కడాకూడా పొరపాట్లు లేకుండా చూసుకోవాలని సీఎం సూచించారు. ప్రతి కార్యక్రమానికి ప్రీలాంచ్, లాంచ్, పోస్ట్ లాంచ్ కార్యక్రమాలు ఉంటాయని, అవి సక్రమంగా నడిచేలా కలెక్టర్లు షెడ్యూల్ చేసుకోవాలని సీఎం ఆదేశించారు. జనవరి నుంచి వైఎస్సార్ పెన్షన్ కానుక రూ.3 వేలకు పెంచుతాం. రూ.3 వేలకు పెన్షన్ పెంచుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీని పూర్తిగా నెరవేరుస్తున్నామని, విశ్వసనీయతకు ఈ ప్రభుత్వం మారు పేరు అని రుజువు చేస్తున్నామని సీఎం చెప్పారు. రెండో కార్యక్రమం జనవరి 19న అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నామని సీఎం తెలిపారు.మూడో కార్యక్రమం జనవరి 23 నుంచి 31 ఆసరా కార్యక్రమం జరుగుతుందని, నాలుగో కార్యక్రమం వైఎస్సార్ చేయూత కార్యక్రమం ఫిబ్రవరి 5 నుంచి 14వరకూ కొనసాగుతుందని సీఎం వెల్లడించారు. ప్రభుత్వం చాలా ప్రతిష్ఠాత్మకంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు, అర్హత ఉండీ ఎవరైనా ఎక్కడైనా మిగిలిపోయిన సందర్భాల్లో వారికి పథకాలు వర్తింపు చేసే బై యాన్యువల్ కార్యక్రమం జనవరి 5న జరుగుతుందని. ఈ కార్యక్రమం జరిగే లోపే దాదాపు 1.7 లక్షల పెన్షన్లు ఒకటో తేదీ నుంచే ఇస్తారని స్పష్టం చేశారు. 66,34,742మందికి రూ.1968 కోట్లకుపైగా పెన్షన్ల రూపంలో అందుతాయని సీఎం తెలిపారు. "మన ప్రభుత్వం రాకముందు ఎన్నికలకు 2 నెలల ముందు వరకూ పెన్షన్ కేవలం రూ.1000 మాత్రమే ఇచ్చేవారు. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత 2,250 లు చేశాం. ఇప్పుడు రూ.3 వేల వరకూ పెంచుకుంటూ వచ్చాం. నెలకు 400 కోట్ల మాత్రమే గత ప్రభుత్వంలో సగటున పెన్షన్ల కోసం ఖర్చు చేసేవారు. ఇప్పుడు నెలకు రూ.1950 కోట్ల ఖర్చు చేస్తున్నాం. మన రాకముందు పెన్షన్ల సంఖ్య 39 లక్షలు, ఇప్పుడు 66 లక్షలు. ప్రతి అడుగులోనూ కూడా ఏ లబ్ధిదారు మిగిలిపోకూడదు, ప్రతి ఒక్కరికీ కూడా మంచి జరగాలి. ఎవ్వరూ కూడా ఇబ్బందులు పడకూడదని ఎప్పుడూ లేని విధంగా వాలంటీర్, సచివాలయ వ్యవస్థను గ్రామస్థాయిలో తీసుక వచ్చాం. ఆదివారమైనా, పండుగైనా సరే ఒకటో తారుఖీన చిక్కటి చిరునవ్వుతో పెన్షన్‌ను ఇంటివద్దే ఇచ్చే పరిస్థితిని, మార్పును తీసుకురాగలిగాం. ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఈ మార్పును తీసుకురాగలిగాం. ఈ మార్పును ఎలా తీసుకు రాగలిగామన్నది ప్రతి గడపకూ తెలియజేయాల్సిన అవసరం ఉంది" అని సీఎం పేర్కొన్నారు. మన ప్రభుత్వం విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచిందని సీఎం పేర్కొన్నారు. ఈ సందేశం ప్రతి ఒక్కరికీ చేరాలని సూచించారు. పెన్షన్ల పెంపు కార్యక్రమంలో భాగంగా 3వ తేదీన కాకినాడలో తాను పాల్గొంటున్నాట్లు సీఎం తెలిపారు. అవ్వాతాతలు వేచిచూసే పరిస్థితి లేకుండా 1వ తేదీనే ప్రారంభం అవుతుందని అన్నారు. ప్రజా ప్రతినిధులు అందరూ కూడా పెన్షన్ కానుక కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేలు ప్రతి మండలంలో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు. 8 రోజులపాటు పెంచిన పెన్షన్లతో పెన్షన్ కానుక కార్యక్రమం జరుగుతుందని, పెన్షన్‌తోపాటు నా తరఫున లేఖను కూడా లబ్ధిదారులకు అందించాలని అన్నరు. అలాగే నేను ఇచ్చే వీడియో సందేశం కూడా లబ్ధిదారులకు చేరవేయాలని, ప్రజాప్రతినిధులు, వాలంటీర్లు, ఉత్సాహవంతులు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని సీఎం పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రతి లబ్ధిదారులకు తెలియాలని, ఏడాదికి దాదాపు రూ.23 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. "మన ప్రభుత్వం రాకముందు పొదుపు సంఘాలు పూర్తిగా కుదేలైపోయాయి. ఏ గ్రేడ్, బి గ్రేడ్ సంఘాలు మరింతగా పడిపోయాయి. 18శాతం పైచిలుకు అక్కౌంట్లన్నీకూడా అవుట్ స్టాండింగ్, ఎన్‌పీఏల స్థాయిలోకి వెళ్లిపోయాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుదేలైపోయింది. మనం వారికి చేయూత నిచ్చి ఆసరా, సున్నావడ్డీ, చేయూత, అమ్మ ఒడి పథకాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టగలిగాం. మహిళల ఆర్థిక స్వావలంబన, సాధికారితను సాధించగలిగాం. క్రమం తప్పకుండా ప్రతి ఏటా లబ్ధిదారులకు అందించగలిగాం. అందుకనే ఈరోజు పొదుపు సంఘాల్లో ఎన్‌పీఏలు 0.3శాతానికి చేరాయి. అక్క చెల్లెమ్మలకు ఇంతగా తోడు ఉంటే ప్రభుత్వం మనది. ఆసరా కోసమే రూ.25,570 కోట్లు ఖర్చు చేశాం. మూడు విడతలుగా ఇప్పటికే రూ.19,,195 కోట్లు ఇచ్చాం. చివరి విడతగా 6,394 కోట్లు ఇస్తున్నాం. జనవరి 23 నుంచి 31వ తేదీ వరకూ కూడా ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఈ కార్యక్రమం ద్వారా 78.94 లక్షల మంది మహిళలు లబ్ధి పొందారు" అని సీఎం చెప్పారు.






## రైతు కుటుంబంలో పుట్టి.. ఐటీని ప్రోత్సహించా

- టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు
- థింక్ గ్లోబలీ..యాక్ట్ గ్లోబలీ..బెంగళూరు సభా వేదికగా చంద్రబాబు పిలుపు




**బెంగళూరు,కలంకౌంటర్** : ప్రపంచంలోనే తెలుగువారు నంబర్‌వన్‌గా ఉండాలనేది తన ఆకాంక్షని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మరోమారు స్పష్టం చేశారు. బెంగళూరులో నిర్వహించిన టీడీపీ ఫోరం సమావేశంలో ఆయన మాట్లా డారు. 'రైతు కుటుంబంలో పుట్టి ఐటీని ప్రోత్సహించా. అప్పట్లో ఐటీ ఏర్పాటు చేస్తాన న్నప్పుడు..విజన్–2020 అని చెప్పినప్పుడు నన్ను హేళన చేశారు. వైసీపీ పాలనలో ఏపీలోని అన్ని వ్యవస్థలు భ్రష్టుపట్టాయి. రానున్న ఎన్నికలు ఎందుకు ముఖ్యమనేది ప్రజలకు వివరించాలి. పేదరికం లేని సమాజం చూడాలనేది నా జీవిత ఆశయం. పది మందికి ఉద్యోగం ఇచ్చే స్థాయికి విద్యార్థులు ఎదగాలి. నన్ను మొదటిసారి గెలిపించింది విద్యార్థులే' అని చంద్రబాబు చెప్పారు. అంతకుముందు బెంగళూరుకు చేరుకున్న చంద్ర బాబు కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు త్రిలోక్‌ను పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో కుప్పంలో ఆందోళన చేస్తున్న త్రిలోక్ ప్రమాదానికి గురయ్యారు. తీవ్ర అనారోగ్యానికి గురైన త్రిలోక్ ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులతో మాట్లాడారు. పార్టీ అండగా ఉంటుందని వారికి చంద్రబాబు ధైర్యం చెప్పారు.

**థింక్ గ్లోబలీ...యాక్ట్ గ్లోబలీ :** బెంగళూరులో ప్రభావితం చేసే స్థాయిలో తెలుగు ప్రజలు ఉన్నారని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుఅన్నారు. గురువారం బెంగళూరులో టీడీపీ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో చంద్రబాబు పాల్గొన్నారు. వేలాది మంది తెలుగు ప్రజలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా టీడీపీ చీఫ్ మాట్లాడుతూ తనకు కష్టం వచ్చినప్పుడు అంతా అండగా నిలబడ్డారన్నారు. రైతు బిడ్డ ఐటీలో ఎందుకు పనిచేయకూడదు అని ఆలోచన చేశానని, 30 సంవత్సరాల క్రితం చేసిన ఆలోచనతో ఈ రోజు ఇంత మంది ఐటీ ఉద్యోగులుగా స్థిరపడ్డారన్నారు. ఐటీని డెవలప్ చేయాలంటే ఆ రోజు ఎగతాళి చేశారన్నారు. థింక్ గ్లోబలీ...యాక్ట్ గ్లోబలీ అని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఎక్కడ ఉన్నా గ్లోబలీ పనిచేసే అవకాశం ఉందన్నారు.

**పీ4 వ్యవస్థకు శ్రీకారం చుట్టాలి :** ప్రపంచానికే నాయకత్వం ఇచ్చే అవకాశం భారత దేశానికే ఉందన్నారు. 2047 సంవత్సరానికి భారత దేశం నెంబర్ వన్‌గా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను కూడా కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. నవశఖం తెలుగువారి శఖం అవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. ప్రపంచంలోనే నంబర్ వన్‌గా తెలుగు ప్రజలు ఉండాలన్నదే తన కోరిక అని చెప్పుకొచ్చారు. బెంగళూరు టీడీపీ ఫోరంను చాలా పద్ధతిగా ఆర్గనైజ్ చేస్తున్నారన్నారు. ఆడపిల్లకు చదువెందు కు అని అన్నారని, ఇప్పుడు ఆడపిల్లలు మగవా రితో సమానంగా ఎదుగుతున్నారన్నారు. ఆడపిల్ల కు ఎదురు కట్నం ఇచ్చి పెళ్లి చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయని విమర్శించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజంను చూడాల న్నదే తన కోరికన్నారు. ఆర్థిక అసమానతలు తగ్గించాలని దే లక్ష్యమని స్పష్టం చేశారు. పీ4 వ్యవస్థకు శ్రీకారం చుట్టాలని.. పీ4 అంటే పబ్లిక్ ప్రయివేట్ పీపుల్ పార్టనర్ షిప్ అని టీడీపీ చీఫ్ చెప్పుకొచ్చారు.

**బెంగళూరు టీడీపీ ఫోరంను కోరుతున్నా :** ఆంధ్రప్రదేశ్‌ని బాగు చేసేందుకు మీరు ఏం చేయగలరు ప్లాన్ చేయండి. వంద రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి. వచ్చే ఎన్నికలు ఎందుకు ముఖ్యమో ప్రజలకు అర్థమయ్యేలా చెప్పండి. ఎన్నికల ప్రచారంలో కూడా మీరు పాల్గొనాలి. మీరు సంపాదించే దానిలో 5 శాతం ఖర్చుపెట్టి సమాజం కోసం ఖర్చు చేయండి. సమాజహితం కోసం మీరు కష్టపడాలి. నాకోసం కాదు నేను చేసే పనులు తర తరాలు గుర్తుపెట్టుకోవాలి. చేసిన మంచి పనులను గుర్తు చేసుకుంటే నా జన్మ దన్యమైనట్లే" అని చంద్రబాబు పేర్కొన్నారు. బెంగళూరులో సమావేశం ముగిసిన అనంతరం చంద్రబాబు కుప్పంకు బయలుదేరి వెళ్లారు.

## దేవకిని ఘనంగా సన్మానించిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లను మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పుట్టపర్తి వాసవి నివాస్ లోఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రఘునాథ రెడ్డి మాట్లాడుతూ వాసవి నివాస్ ద్వారా పుట్టపర్తికి వచ్చే భక్తులకు మంచి సేవలు అందిస్తున్నారని కొనియాడారు. పుట్టపర్తి లో 500 మంది విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం పాఠశాల ద్వారా వాసవి సత్ర సముదాయాల ఆధ్వర్యంలో ఉచిత విద్యను అందించడం ఎంతో గొప్ప విషయమని దేవకిని అభినందించారు. పుట్టపర్తికి వచ్చే భక్తులకు ఉచిత భోజనం, వసతి కల్పించడం అభినందించదగ్గ విషయమని, ఇలానే భవిష్యత్తులో వాసవి సత్రాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని పల్లె రఘునాథ్ రెడ్డి దేవకిని అభినందించారు. దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పల్లె రఘునాథ్ రెడ్డి వాసవి నివాస్ కి రావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. వాసవి సత్ర సముదాయాల అభివృద్ధికి, అందరి సహాయ సహకారంతో భక్తులకు మెరుగైన సేవలు అందిస్తామని అన్నారు.

**–రవికుమార్,9346935672**

## మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అంబికా రాజా





**విజయవాడ,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడి గా ప్రముఖ పారిశ్రామిక వేత్త అంబికా రాజా ను నియమిస్తూ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ, గౌరవాధ్యక్షుడు జయంతి వెంకటేశ్వర్లు నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా అంబికా రాజా మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి పదవి ఇచ్చిన అధ్యక్షుడు, గౌరవాధ్యక్షుడు లకు కృతజ్ఞతలు తెలిపారు. మహాసభ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేసారు. అనంతరం సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపిన వెనిగండ్ల రాము




**గుడివాడ,కలంకౌంటర్ :** గుడివాడ మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికుల సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపిన గుడివాడ టిడిపి ఇంచార్జ్ వెనిగండ్ల రాము. కార్మికుల సమస్యలు చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చిన వెనిగండ్ల. కరోనా సమయంలో మరణించిన ముగ్గురు కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 50వేల చొప్పునలక్షన్నర ఆర్థిక సహాయం ప్రకటన. వెనిగండ్ల రాము కామెంట్స్ ప్రభుత్వ బాధితుల లిస్టులో మున్సిపల్ కార్మికులు కూడా చేరారు..... లక్షలాదిమంది కార్మికులు అలమటిస్తున్న ప్రభుత్వానికి పట్టదు.కార్మికులను మోసం చేసిన సీఎం జగన్ రెడ్డి... మరోసారి మడం తిప్పాడు. కరోనా సమయంలో ప్రాణాలు పణంగా పెట్టి పని చేసిన... కార్మికుల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా. ఇలాంటి దుర్మార్గపు పాలనలో ఇంకెంతమంది బలి కావలసి వస్తుందో. కార్మికుల పోరాటాలకు టిడిపి మద్దతుగా ఉంటుంది.... అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని కార్మికు వర్గాల సమస్యలను చంద్రబాబు పరిష్కరిస్తారు.

## సన్మానం






**జంగారెడ్డిగూడెం,కలంకౌంటర్ :** హ్యూమన్ రైట్స్ మిషన్ ఏలూరు జిల్లా అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ, కార్యదర్శి పాలడుగుల సురేష్,కోశాధికారి కోలేటి కృష్ణ, ఉపాధ్యక్షులు వందనపు జగన్నాథం, ఉపాధ్యక్షులు వెచ్చ సత్యనారాయణ కు జంగారెడ్డిగూడెం టౌన్ హాల్ నందు హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు.

# కృష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడుగా సన్నిధి సాయి







**మచిలీపట్నం,కలంకౌంటర్ :** కృష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గా సన్నిధి సాయి శ్రీనివాస్ నియమితులయ్యారు. ఎన్నికల కన్వీనర్ గా జీ వి గున్నయ్య శెట్టి,ఎన్నికల పరిశీలకులు గా పల్లపోతు వెంకటేశ్వర్లు, గోంట్ల రామ్మోహన్ రావు, దర్శి వాసు, చెక్కా చెన్నకేశవరావు, మాజీ జిల్లా అధ్యక్షుడు ఆర్. రామ చంద్రరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు, మండల సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు

# ఉత్కంఠ భరితంగా సౌత్ జోన్ టెన్నిస్ టోర్నీ

- దగ్గరుండి పర్యవేక్షిస్తున్న రిజిస్ట్రార్ బ్రహ్మచారి






**స్పోర్ట్స్ ప్రతినిధి,కలంకౌంటర్ :** కృష్ణా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో విజయవాడ ఆంధ్ర లయోల కళాశాలలోని టెన్నిస్ అకాడమీలో జరుగుతున్న దక్షిణ మండల అంతర విశ్వ విద్యాలయాల టెన్నిస్ పురుషుల టోర్నమెంట్ ఉత్కంఠ భరితంగా సాగుతోంది. మ్యాచ్ హోరా హోరీగా జరగడమే కాకుండా ఒక్కొక్క మ్యాచ్ సుమారు రెండు గంటల పాటు సాగుతోంది. గురువారం జరిగిన మూడో రౌండ్ మ్యాచ్ల అనంత రం కె ఎల్ యూనివర్సిటీ, ఆంధ్ర యూనివర్సిటీ, వైస్సార్ హెల్త్ వర్శిటీ, ఉస్మానియా విశ్వవిద్యాలయం జట్లు తదుపరి రౌండకు అర్హత సాధిం చాయి. కృష్ణా విశ్వ విద్యాలయం స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి డా.జె.నవీన లావణ్య లత, ఆంధ్ర లయోల కళాశాల ప్రిన్సిపాల్ ఫాథర్ కిషోర్, కన్వీనర్ డా.జె.వి.నాగేంద్రప్రసాద్ పర్యవేక్షిస్తున్నారు. శుక్రవారం 8 మ్యాచ్లను నిర్వహించనున్నట్లు నవీన లావణ్య లత తెలిపారు.

**క్రీడాకారులకు పౌష్టికాహారం పంపిణీ..** వివిధ వర్సిటీల నుండి వచ్చిన క్రీడాకారులకు, కోచ్, మేనేజర్ లకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. క్రీడాకారులకు ప్రత్యేకంగా గుడ్లు, అరటిపండ్లు, ఖర్జూరపండ్లు అందజేశారు. కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జ్ఞాన మణి, రిజిస్ట్రార్ వీర బ్రహ్మచారి ఉదయం నుండి సాయంత్రం వరకు మైదానంలో ఉండి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. క్రీడాకారులకు వైద్య సేవలు అందించడంలో రిజిస్ట్రార్ దగ్గరుండి పర్యవేక్షించారు.



**వికాస్ కళాశాల విద్యార్థుల పనితీరు అద్భుతం..** వికాస్ విద్యా సంస్థల విద్యార్థులు టోర్నీలో సేవలను అందజేస్తున్నారు. 6 కోర్టులలో ఎవరికీ ఏ అవసరం వచ్చిన వికాస్ విద్యార్థులు సహాయ సహకారాలు అందిస్తున్నారు. వారితో పాటు కృష్ణా విశ్వ విద్యాలయం అనుబంధ కళా శాలల వ్యాయామ విద్యా సంచాలకులు మ్యాచ్ల నిర్వహణ సక్రమంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటూ మ్యాచ్లను నిర్వహిస్తున్నారు.

# 17వ రోజు సమ్మెలో అంగన్వాడీల పోస్ట్ కార్డులు ఉద్యమం



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 17వ రోజు సమ్మెలో భాగంగా గురువారం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి పోస్ట్ కార్డుల ఉద్యమం కార్యక్రమాన్ని నిర్వహించారు. బంటుమిల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు ఆయాలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వారి సమస్యలు వారి డిమాండ్స్ తో కూడిన పోస్ట్ కార్డులు పోస్ట్ చేస్తూ ఉద్యమాన్ని కొత్త పుంతలు తొక్కించారు. ఈ కార్యక్రమం లో సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు మాట్లాడుతూ పోస్ట్ కార్డులు ఉద్యమనేది ఈనాటిది కాదని స్వతంత్ర పోరాటం నుంచి ఈ కార్యక్రమం ఉందని మా దేశం మాకు కావాలని మాకు స్వతంత్రం ప్రకటించాలని కోరుతూ బ్రిటిష్ రాణి కి టెలిగ్రాఫర్ పంపించిన సందర్భం కూడా ఉందని, ఈ పోస్ట్ కార్డు ద్వారా అనేక సమస్యలు పరిష్కారం జరిగిందని, అలాంటి పరిష్కారం మీకు జరగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్ పెదన బంటుమిల్లి కుర్తి వెన్ను మండలాల అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు

## వైసీపీలో చేరిన మాజీ క్రికెటర్ అంబటి రాయుడు



**అమరావతి,కలంకౌంటర్ :** టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు వైఎస్సార్‌సీపీ లో చేరారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో గురువారం ఆ పార్టీ కండువా కప్పుకున్నారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో చేరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పాల్గొన్నారు. కాగా అంబటి రాయుడు వైఎస్సార్‌సీపీలో చేరడం చాలా కాలం క్రితమే ఖరారైంది. గతంలోనూ పలుమార్లు సీఎం జగన్‌తో మంతనాలు జరిపారు. ఆయన పోటీ చేయబోతున్నారంటూ పలు నియోజకవర్గాల పేర్లు కూడా చక్కెర్లు కొట్టిన విషయం తెలిసిందే. ఇదిలావుండగా పలు నియోజకవర్గా ల్లో వైసీపీ ఇన్‌ఛార్జ్‌ల మార్పుపై సీఎం జగన్ కసరత్తు ప్రక్రియను కొనసాగిస్తున్నారు. సీఎంవో నుంచి పిలుపు రావడంతో పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు గుర-ువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయానికి వెళ్లారు. ఇలా వెళ్లినవారిలో అంబటి రాయుడు కూడా ఉండడం గమనార్హం. అయితే అంబటి రాయుడు ఎక్కడి నుంచి పోటీ చేయబోతున్నారు? అసెంబ్లీ బరిలోనా? పార్లమెంట్ ఎన్నికల్లోనా? అనేది ఇంకా తేలలేదు.

## 'నేను మీ బ్రహ్మానందం' పేరిట ఆత్మకథ పుస్తకం

- అభినందించిన మెగాస్టార్ చిరంజీవి



**హైదరాబాద్,కలంకౌంటర్ :** టాలీవుడ్ సీనియర్ కమెడియన్ బ్రహ్మానందం 'నేను మీ బ్రహ్మానందం' పేరిట తన ఆత్మకథను పుస్తకరూపంలో తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి తనకు అత్యంత సన్నిహితుడైన బ్రహ్మానందంను అభినందించారు. తన ఇంట్లో బ్రహ్మానందంకు శాలువా కప్పి సన్మానించారు. ఈ పుస్తకం చదివే ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అవుతుందని, వెలకట్టలేని అనుభూతిని కలిగిస్తుందని నమ్ముతున్నానని తెలిపారు.

## దుస్తులు పంపిణీ చేసిన షైన్ ఫౌండేషన్



**కందుకూరు,కలంకౌంటర్ :** షైన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ జరిగింది. ఊరి బయట శివారు ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు షైన్ ఫౌండేషన్ వారు దుస్తులు పంపిణీ చేయడం జరిగింది, ఫౌండేషన్ ప్రెసిడెంట్ రహీం మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల కాలం నుంచి షైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నాము అన్నారు ఇంకా భవిష్యత్తులో పేదలకు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించడానికి మా సంస్థ నిరంతరం కృషి చేస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో షైన్ ఫౌండేషన్ ప్రతినిధులు నయీమ్ భాష , వెంకటేశ్వర్లు, అబ్దుల్ నబీ, కరీముల్లా, డాక్టర్ రాయ్,పాల్గొన్నారు.

## ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగుల డైరీ ని ఆవిష్కరించిన డి ఎం పెద్దన్న శెట్టి



**కందుకూరు,కలంకౌంటర్ :** ఆర్. టి.సి ఉద్యోగుల పొదుపు,ఎ.పి.యస్. పరపతి సహకార సంఘం 2024 డైరీని కందుకూరు రిపో మేనేజర్ అయిన కే .పెద్దన్నశెట్టి చేతుల మీదగా అవిష్కంచడం జరిగింది ఈ కార్యక్రమంలో గెలిగేట్స్ సుబ్బారావు, ఇ.ఎస్ ఎన్ .రాజు మరియు తో సూపర్మింట్ మూర్తిదారు ఏ ఎం (ఈ ) రాజ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన వెలంపల్లి





విజయవాడ,కలంకౌంటర్ : విజయవాడ 44 వ డివిజన్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎం ఎల్ ఏ వెలంపల్లి శ్రీనివాసరావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి తదితరులు

# దేశంలోనే ఆదర్శవంతమైన పాలన

● చంద్రబాబుకు ఇదే నా సవాల్ : మంత్రి జోగి రమేష్ ● జగన్ పాలనలోనే సామాజిక న్యాయం : మంత్రి మేరుగ నాగార్జున ● ప్రజలు గుర్తించాలి : ఎంపీ మోపిదేవి వెంకటరమణ



**కృష్ణా జిల్లా,కలంకౌంటర్ :** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చేకూరిన సంక్షేమాన్ని వివరిస్తూ వారిని చైతన్య పరిచే లక్ష్యంతో చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర పెనమలూరు నియోజకవర్గంలో గురువారం సాగింది. కంకిపాడు ప్రధాన సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రజలకు సంక్షేమ పాలనను ప్రజాప్రతినిధులు, నాయకులు వివరించారు. తాడిగడప వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మధ్యాహ్నం మంత్రులు, ఎమ్మెల్యేల మీడియా సమావేశం అనంతరం మోటర్ బైక్ ర్యాలీ కంకిపాడు వరకూ సాగింది.

**చంద్రబాబుకు ఇదే నా సవాల్ : మంత్రి జోగి రమేష్..** దేశంలో సామాజిక న్యాయాన్ని పాటించిన ఒకే ఒక్క సీఎం జగన్ అని మంత్రి జోగి రమేష్ అన్నారు. 14 ఏళ్లలో సామాజిక న్యాయం చేశానని చెప్పే దమ్ము చంద్రబాబుకు ఉందా?. రాజ్యసభ స్థానాలను చంద్రబాబు వందల కోట్లకు అమ్ముకున్నాడు. నలుగురు బీసీలను సీఎం జగన్ రాజ్యసభకు పంపించారు. అచ్చెన్నాయుడు, చంద్రబాబుకు ఇదే నా సవాల్. మీ మేనిఫెస్టోతో రండి.. మా మేనిఫెస్టోతో వస్తాం. చర్చించే దమ్ముందా?. చంద్రబాబుకే గ్యారంటీ లేదు. ఇక మనకేం గ్యారంటీ ఇస్తాడని ప్రశ్నించారు.

**జగన్ పాలనలోనే సామాజిక న్యాయం : మంత్రి మేరుగ నాగార్జున..** సీఎం జగన్ పాలనలోనే సామాజిక న్యాయం జరిగిందని మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. దళితులను గుండెల్లో పెట్టుకున్న నాయకుడు సీఎం జగన్. చంద్రబాబు ఏరోజూ వెనుకబడిన వర్గాలను పట్టించుకోలేదు. చంద్రబాబు ఇచ్చిన హామీలు ఏవీ నెరవేర్చలేదు. వెనుకబడిన వర్గాలను గత ప్రభుత్వం ఓటు బ్యాంకుగానే చూసిందని ఆరోపించారు.

**ప్రజలు గుర్తించాలి : ఎంపీ మోపిదేవి వెంకటరమణ..** అణగారిన వర్గాలను గతంలో ఓటు బ్యాంకుగా వాడుకున్నారని ఎంపీ మోపిదేవి వెంకటరమణ అన్నారు. సంక్షేమాన్ని అందిస్తూ సీఎం జగన్ దేశంలోనే గొప్ప నాయకుడిగా నిలిచారు. రాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు మ-రోమారు పొత్తులతో చంద్రబాబు, పవన్ వస్తున్నారు. ఈ నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం ఎలాంటి సంక్షేమాన్ని అందించిందో ప్రజలు గుర్తించాలి. మళ్లీ ఈ రాష్ట్రానికి వైఎస్ జగన్‌ని సీఎంగా చేసుకోవాలి. సీఎం జగన్ ఉంటేనే మన భవిష్యత్తు మారుతుందన్నారు.

# రెండవ రోజుకు చేరిన బంటుమిల్లి బార్ న్యాయవాదుల రిలే దీక్ష



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలంటూ రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు బంటుమిల్లిలో గురువారం రెండో రోజుకు చేరుకున్నాయి. బంటుమిల్లి బార్ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న ఈ రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని సందర్శించిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెడన నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ శిబిరాన్ని సందర్శించి న్యాయవాదుల దీక్షకు సంఘీభావం ప్రకటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ హక్కు చట్టాన్నిరద్దు చేయాలని రాష్ట్ర బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ దీక్షను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిసీలనలోకి తీసుకొవాలని భూ హక్కు చట్టం జీవో ని రద్దు చేయాలని కాగిత కృష్ణ ప్రసాద్ డిమాండ్ చేశారు ...ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది యాళ్ల సోమశేఖర్ బాబు , పళ్ళెం వెంకటేశ్వరరావు, అంగర రంగనాథ్ , తమ్మన సురేష్ బాబు తదితర న్యాయవాదులు ఈ దీక్షా శిబిరంలో పాల్గొన్నారు.. ఈ ఈ దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం వ్యక్తం చేసిన వారిలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కూనపురెడ్డి వీరబాబు, జొన్నలగడ్డ కొండ, సింగం శెట్టి శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.




బెంగళూరు టీడీపీ ఫోరం అధ్వర్యంలో జరుగుతున్న సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాటు సమావేశం లో కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. అంతకుముందు చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్సీ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీకాంత్ మాట్లాడుతూ బెంగళూరు టిడిపి ఫోరం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం అద్భుతంగా జరిగిందని, యువత తెలుగుదేశం పార్టీకి అండగా ఉన్నారని తెలిపారు.

**–కందుకూరు, కలంకౌంటర్ :**

# నేను ఎవరు అన్న ఆత్మ విచారణ చేసుకోవడం రమణ మహర్షి తత్త్వం - పొన్నూరు వెంకట శ్రీనివాసులు



**ఒంగోలు,కలంకౌంటర్ :** నేను ఎవరు అన్న ఆత్మ విచారణ చేసుకోవడం రమణ మహర్షి తత్వమని ప్రకాశంజిల్లా రచయితలు అధ్యక్షులు ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. స్థానిక కోర్టు సెంటర్ లోని ఎస్.వి.ఎస్. కళ్యాణమండపంలో నిర్వహించిన భగవాన్ శ్రీ రమణ మహర్షి జయంతి వేడుకలలో ఆయన రమణ మహర్షి తత్వం పై ప్రసంగించారు. నేను అంటే శరీరమా లేక ఆత్మా అనే ఆధ్యాత్మిక అన్వేషణ అవసరమని, నేను అన్న అహంకారం తొలగిపోయినప్పుడే భగవత్ దర్శనం కలుగుతుందని రమణ మహర్షి చెప్పేవారిని అన్నారు. రమణుడి బోధలు ప్రపంచవ్యాప్తంగా ఆకర్షిస్తున్నాయనీ అరుణాచలంలో ఆయన ప్రారంభించిన గిరి ప్రదక్షిణలో ప్రతి నెలలో పౌర్ణమి రోజు లక్షలాదిమంది పాల్గొంటున్నారని అన్నారు. అరుణాచలం మోక్షగిరియని రమణ భగవానులు గొప్ప సద్గురువని అన్నారు. అలాంటి మహాపురుషుల అనుకరించడం కన్నా వారి బోధలు అనుసరించటం జీవితానికి ఉత్తమ గతులు సిద్ధిస్తాయని అన్నారు. ముందుగా నగరంలోని భగవద్గీత మహిళా భక్త బృందాల ఆధ్వర్యంలో సామూహిక భగవద్గీత పారాయణ, విష్ణు సహస్రనామ పారాయణ, గోదాదేవి సహస్రనామ పారాయణ చేశారు. రమణ మహర్షి జయంతి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. భగవాన్ రమణ ఆధ్యాత్మిక కేంద్రం నిర్వాహకులు ఓ. శ్రీనివాసరావు, విజయలక్ష్మి కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# 17వ రోజు నిరసన తెలిపిన అంగన్వాడీలు

**కొండేపి, కలంకౌంటర్ :** ప్రకాశం జిల్లా కొండేపిలో 17వ రోజుకు చేరిన అంగన్వాడి వర్కర్ల నిరసన సమ్మెలో పాల్గొన్న అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు. తమ పోరాటం ఆగదని. పాదయాత్రలో భాగంగా. అంగన్వాడిని వాడికి వర్కలకు జీతాలు పెంచుతాన్ని ఆరోజు హామీ ఇచ్చిన జగనన్న. ఈరోజు అంగన్వాడి పట్ల. చిన్న చూపు చూసి. అంగన్వాడీల పై కక్ష సాధింపు చర్య లు చేస్తుందని. అంగన్వాడి సెంటర్ తాళాలు పగలకొట్టడం. అంగన్వాడీ కార్యకర్తలపై వైసీపీ నాయకులు బెదిరింపులు చేయటం. ఇది కక్ష సాధింపులో భాగమేనని. ప్రభుత్వం అంగన్వాడి వర్కర్లపై. ఎంత కక్ష సాధింపు చేసిన. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చే వరకు. సమ్మె కొనసాగిస్తామని. జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నపూర్ణ మరియు సీఐటీయూ. నాయకులు తెలిపారు




# వికసిత భారత్ సంకల్ప యాత్ర లో పాల్గొన్న వాణివెంకట్



**గుంటూరు, కలంకౌంటర్ :** కేంద్రం ప్రవేశ పెట్టిన పథకాలు ప్రతి కుటుంబం వినియోగించుకోవాలని బిజెపి మహిళా మోర్చా గుంటూరు జిల్లా ఉపాధ్యక్షురాలు త్రిపుర మల్లు వాణి వెంకట్ సూచించారు. చేబ్రోలు మండలం వేజండ్ల గ్రామంలో గురువారం వికసిత భారత సంకల్పయాత్రనిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రిపురమల్లు వాణివెంకట్ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా ఉజ్వల యోజన పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్ లేని పేదవారికి ఉచితంగా గ్యాస్ పొయ్యి, సిలండర్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది అని,జన్ దన్ బ్యాంక్ అకౌంట్ ఫ్రీ గా ఓపెన్ చేయడం జరిగింది, జల జీవన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఉచితంగా యివ్వడం జరుగుతుంది అని,ప్రతి సం రం ప్రతి రైతు కు ఆర్థిక సహాయం 6.000/. విశ్వ కర్మ కౌసల్య యోజన పథకం ద్వారా 18 రకాల చేతి వృత్తులు చేసే వారికి ఈ పథకం ద్వారా 15 రోజులు ట్రైనింగ్ ఉంటుంది అని ట్రైనింగ్ లో రోజుకు రూ 500/– ఇస్తారు అని తరువాత వారి పరికరాలు కొనుగోలుకు రూ 15000/– ( కిట్) ఇస్తారు అని తరువాత బ్యాంక్ లోన్ ద్వారా రూ 100000/– ఇస్తారు అని కావున అర్హులు అందరూ తప్పకుండా వినియోగించు కావాలని కోరడం జరిగింది.ఈ పథకం పేదవారి కుటుంబ ఆర్థిక అభివృద్ధికి ఎంతో ఉపయోగంగా ఉంటుంది అని తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా గుంటూరు జిల్లా జనరల్ సెక్రెటరీ నాయుడు లక్ష్మీ ప్రసన్న, బీజేవైఎం గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు రామిశెట్టి గోపి సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే అన్నా రాంబాబుకి రాష్ట్రవ్యాప్తంగా ఆర్యవైశ్యులు అండగా ఉంటాం - దేవకి



గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు బుధవారం రాబోవు ఎన్నికల్లో తాను నిలబడనని ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆర్యవైశ్యుల మద్దతు అన్నా రాంబాబు కి ప్రకటిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు అన్నా రాంబాబుని ఆయన నివాసంలో మర్యాదపూ-ర్వకంగా కలిశారు. దేవకి తో పాటు ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రావూరి కాశీరంగ జనార్ధన్ కలిశారు. ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తర్వాత రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ తో గెలిచిన ఆర్యవైశ్య ఎమ్మెల్యే అ న్నా రాంబాబు బుధవారం సంచలన ప్రకటన రాష్ట్రంలోని ఆర్యవైశ్యులకు ఎంతో బాధ కలిగిందని అన్నారు. ఒక నిబద్ధత కలిగిన నాయకుడు, ప్రజా నాయకుడు,ధైర్యం ఉన్న నాయకుడు ఇలా ప్రకటించడంపై ఆర్యవైశ్యులలో అనేక సందేహాలు మొదలయ్యాయి అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్యవైశ్యులు అందరూ పార్టీలకు అతీతంగా అన్న రాంబాబుకి ఫోన్ల ద్వారా, స్వయంగా కలిసి, సామాజిక మాధ్యమాల ద్వారా మద్దతు తెలుపుతున్నారని దేవకి అన్నారు. అన్నా రాంబాబు లాంటి నాయకుడు కి రాష్ట్రంలోని ఆర్యవైశ్యులందరూ అండగా ఉంటారని అన్నారు. మరలా రాబోవు ఎన్నికల్లో అన్నా రాంబాబు పోటీ చేయాలని మరలా అత్యధిక మెజార్టీతో గెలవాలని ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు దేవకి సూచించారు. అన్నా రాంబాబును కలిసిన వారిలో వాసవి సత్ర సముదాయాల సెక్రటరీ జనార్ధన్,ఆర్యవైశ్య నాయకులు పెనుగొండ కేశవ, గంగిశెట్టి తిరుమలయ్య,శివపురం ఆంజనేయులు,పోలేపల్లి ప్రసాద్,హీరో హెూండా శీను,సోమిశెట్టి సు బ్బారావు,సుంకు సుధాకర్,టి బాల రంగనాయకులు, రావూరి రమేష్ కలిశారు.

**–రవికుమార్,9346935672**

# ప్రతి ఒక్కరూ దైవ, ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి - శ్రీశ్రీ ఆత్మానంద స్వామీజీ

**కందుకూరు,కలంకౌంటర్ :** ప్రతి ఒక్కరూ దైవ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆత్మానంద స్వామి అన్నారు.గురువారం సమర్తా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కందపురి పార్కు దగ్గర ఉన్న ఆంజనేయ స్వామి గుడి దగ్గర హిందూ ధార్మిక సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ శ్రీ ఆత్మనంద స్వామి జి హిందూ ధర్మం యొక్క గొప్పతనం, సనాతన ఆచార లు గురించి, రామాయణ, మహాభారతాల్లో ధర్మం గురించి, సత్యం గురించి, నైతిక విలువలు గురించి, ధ్యానం గొప్పతనం గురించి, మహాత్ములు జీవిత చరిత్ర గురించి, కార్యక్రమానికి విచ్చేసిన వారికి వివరించారు. తదుపరి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. వచ్చిన భక్తులకు కంకణదార ములు విభూతి ప్యాకెట్ ఇచ్చి ఆశీర్వదించడం జరిగింది. అనంతరం స్వామీజీని ఘనంగా సన్మానించడం జరిగినది. శోభాయాత్రలో ఆర్యవైశ్య మహిళలు కోలాటం చక్కగాప్రదర్శించారు.



# కలం కౌంటర్ దినపత్రిక క్యాలెండర్ ప్రదర్శించిన మహాసభ నాయకులు









**మచిలీపట్నం,కలంకౌంటర్ :** కలం కౌంటర్ దినపత్రిక క్యాలెండర్ ను ఆర్యవైశ్య మహాసభ నాయకులు గురువారం ఈడేపల్లి రవికుమార్ నివాసంలో ప్రదర్శించిన మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు, మహాసభ రాష్ట్ర నాయకులు దర్భి వాసు, గోంట్ల రామ్మోహన్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోట మర్రి బాబా ప్రసాద్, వాసవి క్లబ్ ఐ పి సి ఎండూరి సురేష్, జయవరపు ప్రసాద్, పద్మనాభుని శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# సినీ రంగానికి రారాజు దాసరి నారాయణ రావు





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** భారతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో గురువారం మచిలీపట్నం కృష్ణా జిల్లా గ్రంథాలయంలో "దర్శక కేసరి దాసరి" అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. పుస్తక రచయిత నందం హరి చంద్ర ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు. హరిచంద్ర ప్రసాద్ దాసరి తనకు గల సాన్నిహిత్యాన్ని తెలియపరిచారు. 151 సినిమాలకు దర్శకత్వం వహించి గిన్నిస్ బుక్ లో తన పేరు నమోదు చేసుకున్న దాసరి 250 సినిమాలకు మాటలు వ్రాసిన ఘనుడన్నారు. సినీ రంగాన్ని హైదరాబాదు నుండి మద్రాసు తరలించడంలో దాసరి చేసిన కృషి అభినందనీయ మన్నారు. ఎన్నో కుటుంబ, దేశభక్తి, ప్రేమ సినిమాలను నిర్మించిన దాసరి సినీ రంగంలో దాసరి ఆదర్శప్రాయం అన్నారు. ఎందరో హీరోలు హీరోయిన్లు ప్రోత్సహించే దాసరి తన పదవికి వన్నె తెచ్చారన్నారు. పార్లమెంట్ సభ్యుడిగా కేంద్ర మంత్రిగా దేశానికి సేవ చేసిన దాసరి జీవిత చరిత్ర పుస్తక రూపంలో అందించడంలో తన అదృష్టం అని హరిచంద్ర ప్రసాద్ అన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సాహితీ మిత్రుల సంస్థ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ తెలుగు సినీ రంగంలో దాసరి పాత్ర చిరస్థాయిగా మిగిలిపోతుందని అన్నారు. దాసరి తెలుగు భాషతో పాటు వివిధ భాషల్లో కూడా తన ప్రతిభను చాటుకున్నారన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సాహిత్య పరిషత్ అధ్యక్షులు కారుమూరి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సినీ రంగంలో దాసరి వంటి వ్యక్తులు అరుదు అని అన్నారు. పుస్తకాన్ని ఆవిష్కరించే అవకాశం తమ సంస్థకు దక్కినందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు.. ప్రముఖ సాహిత్య వేత్త సవరం వెంకటేశ్వరరావు పుస్తకాన్ని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం చెందిన సాహితీ మిత్రులు కంచర్లపల్లి కృష్ణమోహన్, రామ్మోహన్రావు, భవిష్య, పి.సాంబశివరావు, మేరీ కృపా భాయి కాగిత సాంబశివరావు దాసరి జీవితం గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కమ్మిలి విజయకుమార్ సువర్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బందరు పోర్టు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే పేర్ని నాని

● 30 నెలల కాలవ్యవధిలో పూర్తి చేయాల్సిన ఓడరేవు పనులు 6 నెలల ముందుగానే 24 నెలల్లోనే పూర్తి - మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని నాని ● సముద్రంలో సౌత్ బ్రేక్ వాటర్ 1400 మీటర్ల కోరే లైన్ పూర్తి ● 2024 జూన్ నాటికి పూర్తికానున్న మొదటి బెర్త్ నిర్మాణం ● 200 ఎకరాల సాయిల్ స్టెబిలైజేషన్ పనిలో 89.4 ఎకరాలు పూర్తి











**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులు శరవేగంగా పటిష్టంగా కొనసాగుతుందని, 30 మాసాల కాలవ్యవధిలో పూర్తి చేయాల్సిన ఓడరేవు పనులు 6 నెలల ముందుగానే 24 నెలల్లో పూర్తి చేసి కృష్ణాజిల్లా వాసులకు అప్పచెబుతామని మేఘా ఇంజినీరింగ్ , మ్యారీ టైం బోర్డు ఇంజినీర్లు ఆత్మవిశ్వాసంతో చెబుతున్నారని మాజీ మంత్రివర్యులు, మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య ( నాని ) ప్రకటించారు. గురువారం మచిలీపట్నం పోర్టు వద్ద జరిగిన పురోగతిని స్వయంగా అందరికీ వివరించేందుకు మచిలీపట్నం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో పోర్టు నిర్మాణ ప్రాంతానికి ప్రెస్ టూర్ ను శాసనసభ్యులు పేర్ని నాని ఏర్పాటు చేశారు.బెర్త్ నిర్మాణ ప్రాంతం, డ్రెడ్జింగ్ నిర్మాణ పనులు,సాయిల్ స్టెబిలైజేషన్ ఫైలింగ్ ప్రక్రియ ప్రాంతానికి తీసుకువెళ్లి సాంకేతిక సంబంధమైన ఎన్నో విషయాలు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్ని నాని మాట్లాడుతూ,4 బెర్తుల నిర్మాణంలో ప్రస్తుతం మొదటి బెర్తు నిర్మాణ పనులు 40 రోజుల క్రితమే ప్రారంభమైందన్నారు. సముద్రం నుండి ఓడ వచ్చిన తర్వాత, ఆ షిప్ లోని సరుకు మొత్తం బల్క్ కార్గో లేదా కంటైనర్లు నేలపై దించివేస్తారన్నారు. నేలపై వేల టన్నుల బరువు అమాంతంగా భూమిపై పడుతుందన్నారు. ఈ సమయంలో నేల కృంగిపోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఆ విధంగా జరగకుండా నిరోధించేందుకు సాయిల్ స్టెబిలైజేషన్ ( భూమిని దృఢ పరచడం ) దీనిని ప్రీ ఫ్యాబ్రికేటెడ్ వర్టికల్ డ్రైన్ సిస్టం (పి వి డి ) సమత్వంతంగా ఎదుర్కొంటుందన్నారు అందుకు అవసరమైన పైపులను మలేషియా నుండి తీసుకువచ్చేరన్నారు. ఈ పైప్ ను 20 మీటర్ల ( 65 అడుగుల )లోతులోనికి పంపుతారని ఈ నల్లని పైప్ లోపల సన్నని గాడుల ద్వారా భూమిలో ఏమాత్రం చెమ్మ చెమర్చి ఉన్నా నీటి రూపంలో వెలుపలకు వచ్చేస్తుందన్నారు. ఈ విధానం ద్వారా భూమిపై ఎంత భారం పడినా నేల కృంగిపోయే ప్రసక్తి ఉండదని ఎమ్మెల్యే పేర్ని నాని వివరించారు. ఇక్కడ పనిచేసే ఇంజనీరింగ్ సిబ్బంది ఇప్పటివరకు 89.4 ఎకరాలు డిసెంబర్ మాసాంతానికి పూర్తి చేయాలనుకొన్నారని, ఈ రోజుకు 81 ఎకరాలు పూర్తికాబడిందన్నారు. ఇందులో కంటైనర్ యార్డ్ 23 ఎకరాలకు గానూ 15 ఎకరాలు , ఎరువుల యార్డ్ 12.4 ఎకరాలు పూర్తి చేశారన్నారు. బొగ్గు కోసం ఏర్పాటు చేసిన యార్డ్ లో 54 ఎకరాలు గానూ 53.6 ఎకరాలలో ఫైలింగ్ ప్రక్రియ జరిగిందన్నారు. ఈ విధంగా కార్గో హ్యాండ్లింగ్ కోసం మొత్తం 200 ఎకరాలు సాయిల్ స్టేబిలై జేషన్ చేయాల్సి ఉందన్నారు, ఎకరానికి సుమారు 3 వేల ఫైల్స్ గొట్టాలు భూమిలోని పంపుతున్నారని ఈ పని చేసేందుకు 4 భారీ మిషన్లు పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ విధానంలో ఒక్కో బెర్త్ కు 300 ఫైల్స్ ఐరన్ రి ఇన్ఫోర్స్మెంట్ ద్వారా 60 మీటర్లు ( 200 అడుగులు ) లోతు నుండి సిమెంట్ కాంక్రీట్ కాలమ్ నిర్మాణం చేస్తారన్నారు. అనంతరం వీటిన్నంటిని అడ్డం నిలువు బీమ్ లను ఇంటర్ లింక్ కనెక్షన్ చేస్తారన్నారు. తర్వాత పైన కాంక్రీట్ పోసి బెర్త్ ను సిద్ధం చేస్తారన్నారు. ఇప్పటికే మొదటి బెర్త్ లో భూమిలో 200 అడుగుల లోతులో 50 ఫైల్స్ పూర్తికాబడినట్లు, మరో 250 ఫైల్స్ మొదటి బెర్త్ లో మిగిలి ఉన్నాయని అవి 2024 ఫిబ్రవరి మాసాంతానికి పూర్తవుతాయని, ఆ తర్వాత బీమ్ ల నిర్మాణం మొదలుపెట్టి 2024 జూన్ నెలలో మొదటి బెర్త్ పూర్తవుతుందని ఆయన తెలిపారు. అలాగే, మొదటి బెర్త్ నిర్మాణ పనులు జరుగుతూ ఉండగానే, రెండవ బెర్త్ నిర్మాణ పనులు మరో ఒకటి రెండ్రోజులలో మొదలవుతాయని, ఆ తర్వాత 3, 4 వ బెర్త్ నిర్మాణ పనులు మొదలవుతాయని ఆయన తెలిపారు. మరోవైపు డ్రెడ్జింగ్ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయన్నారు. ప్రస్తుతం సముద్రం నుండి ఓడ నేరుగా బెర్ట్ ల వద్దకు వచ్చేందుకు వీలుగా తీరంలో టర్నింగ్ రేడియస్ పనులు జరుగుతున్నాయన్నారు. మచిలీపట్నం పోర్టు సముద్రం లోపల బెర్తులు నిర్మించే ప్రక్రియ కాదని, నేలపై బెర్తులు నిర్మించే విధానమన్నారు. ఆన్ షోర్ డ్రెడ్జింగ్ ద్వారా వెలుపలకు వచ్చే మట్టిని పోర్టు నిర్మాణ పరిసర ప్రాంతాలలో పల్లంగా ఉన్న ప్రదేశాలలో పోయడం ద్వారా మూడు నాలుగు మీటర్ల మెరక చేయనున్నట్లు చెప్పారు. ఇక బ్రేక్ వాటర్స్ విషయానికి వస్తే, నార్త్ బ్రేక్ వాటర్స్ కోర్ లైన్ 250 మీటర్లు పూర్తి కాబడి 5 నెలలు కాలం అయ్యిందని, ఈ దశలో 6 నెలలు సెటిల్మెంట్ సమయంలో సముద్రంలో పరిచిన కొండరాళ్ళు ఎంతమేరకు అడుగుకు దిగిపోతుందో వేచి ఉండే కాలమన్నారు. మరో నెలరోజులలో నార్త్ బ్రేక్ వాటర్స్ ఎక్స్పెరిమెంట్ పూర్తి చేసుకొన్న తర్వాత బలమైన సముద్ర కెరటాలను తట్టుకొనే టెట్రా బొల్ట్స్ ( త్రికోణాకారంలో ఉండే కాంక్రీట్ బండరాళ్లు ) ఏ మేరకు అమర్చాలి ? డిజైన్స్ ఏమైనా మార్పు చేయాలా ? తదితర అంశాలపై సాంకేతిక ఇంజినీర్లు అంచనా వేస్తారన్నారు. సముద్రంలో సౌత్ కోర్ బ్రేక్ వాటర్స్ 2050 మీటర్ల నిడివి కాగా ఇప్పటివరకు 1400 మీటర్ల దూరం పూర్తయిందని మిగిలిన దూరం ఫిబ్రవరి 15 వ తేదీ లోపున ముగిస్తామని ఎమ్మెల్యే పేర్ని నాని చెప్పారు. ఈ పనులు నిర్విరామంగా చేస్తున్న 250 మంది టెక్నికల్ స్టాఫ్ ఇంజినీర్లు తదితర సాంకేతిక సిబ్బంది, సుమారు 700 మంది కార్మికులు మచిలీపట్నం పోర్టు నిర్మాణానికి 24 గంటలు శ్రమిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రెస్ టూర్ లో పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, మెఘా ఇంజినీరింగ్ సంస్థ జనరల్ మేనేజర్ తులసీదాస్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రాఘవేంద్రరావు, రైట్ సంస్థ మేనేజర్ రవికుమార్, అసిస్టెంట్ మేనేజర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.







Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com